

# నేటి పత్రిక ప్రజా వార్త

NETI PATRIKA PRAJA VARTHA

తెలుగు వారపత్రిక








విజయవాడ | తేదీ: 1 - 7 జూన్ 2023 | ఎడిటర్ : కొండూరి శ్రీనివాసరావు | సంపుటి : 2 | సంచిక : 51 | పేజీలు : 4, వెల: రూ.5


## జగనన్న విద్యా కానుక కిట్ నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదు



**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**

అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే జగనన్న విద్యాకానుక కిట్ ప్రతి ఒక్క విద్యార్థికి అందించేలా ప్రత్యేక దృష్టి సారించాలని పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం చిత్తూరు జిల్లా పలమనేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన ఈ సందర్భంగా జగనన్న విద్యాకానుక కిట్ క్రింద పాఠశాలలకు సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్‌లను, ఇతర మెటీరియల్ నాణ్యతను తనిఖీ చేసి స్వయంగా పరిశీలించారు. అంతేగాక స్కూల్ బ్యాగ్ జిప్‌లను తనిఖీ చేసి, బ్యాగ్‌ను భుజాన వేసుకొని నిబంధనలకు అనుగుణంగా 12 కిలోల బరువు మోయగలదా లేదా అన్న విషయాన్ని ప్రత్యక్షంగా పరిశీలన చేసి ధృవీకరించారు. కిట్‌లో భాగంగా విద్యార్థులకు బ్యాగ్‌లను అందజేసే ముందు జిల్లా, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు వాటిని వ్యక్తిగతంగా పరిశీలించిన తర్వాతే అందజేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల కంటే 4 రెట్లు ఎక్కువ ఖర్చు చేసి రాష్ట్ర విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం ద్విభాషా పాఠ్య పుస్తకాలను అందజేస్తుందని వివరించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న జగనన్న విద్యాకనుక కిట్ నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కిట్ రూపొందించే విషయంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ఒకవేళ జగనన్న విద్యాకానుక కిట్ నాణ్యత విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు ఏమైనా అభ్యంతరాలుంటే తన వ్యక్తిగత వాట్సాప్ నంబర్ 9013133636కు సంబంధిత ఫోటో, సందేశం పంపించాలని కోరారు.

ఇటీవల అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల పర్యటనల్లో భాగంగా అక్కడి పరిస్థితులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించిన ప్రవీణ్ ప్రకాష్ ఆయా జిల్లాల్లో జగనన్న విద్యాకానుక కిట్ సరఫరా పూర్తి చేసిన తర్వాతే ఇతర జిల్లాలకు సరఫరా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. తన పర్యటనల సందర్భంగా వందలాది మంది విద్యార్థులతో స్వయంగా సంభాషించిన ప్రవీణ్ ప్రకాష్ తరగతి గదుల్లో బోధన, పాఠశాల స్థితిగతులు, సౌకర్యాలు, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల గురించి ఆరా తీశారు. విద్యార్థుల భవితకు జగనన్న విద్యాకానుక కిట్ మరింతగా దోహదపడుతుందనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల విద్యకు సంబంధించిన ఎలాంటి సమస్యలున్నా పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ సిద్ధమే అని ప్రవీణ్ ప్రకాష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పారిశ్రామిక రంగ ప్రగతిలో ఎంఎస్ఎంఇలది కీలక పాత్ర

### విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సులో ఒప్పందాలు అమలుపై సీఎం జగన్

**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**

గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో వచ్చిన పెట్టుబడులపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష చేపట్టారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా నంబర్ ఒన్ స్థానంలో నిలుస్తున్నామని అధికారులు వెల్లడించగా, జీడీఎస్‌డీపీలో రాష్ట్ర పారిశ్రామిక రంగం దాదాపు రూ.13లక్షల కోట్ల వాటా కలిగి ఉందని, పారిశ్రామికరంగం వాటా 21శాతం నుంచి 23శాతానికి పెరిగిందని స్పష్టం చేశారు. 2022 జనవరి-డిసెంబరు మధ్యకాలంలో రూ.45,217 పెట్టుబడులు వచ్చాయని వెల్లడించిన అధికారులు.. 2022-23లో రూ.1.6లక్షల కోట్ల విలువైన ఉత్పత్తులు రాష్ట్రం నుంచి ఎగుమతి అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం జగన్ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. పారిశ్రామిక రంగ ప్రగతిలో ఎంఎస్ఎంఇలది కీలక పాత్ర. ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాలు కూడా ఈ రంగంలోనే ఉన్నాయన్నారు. ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం మార్గదర్శకంగా వ్యవహరించాలన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న ఉత్పత్తులు ఏంటి? వాటి ఉత్పత్తిని సాధించడానికి ఎంఎస్ఎంఇలకు కావాల్సిన సాంకేతిక పరిజ్ఞానం? ఉత్పత్తి అయిన వస్తువులకు అంతర్జాతీయంగా ప్రముఖ బహుళజాతి సంస్థలతో అనుసంధానం? ఈ మూడు అంశాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఎంఎస్ఎంఇలకు అవసరమైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందేలా చూడాలన్నారు. పరిశ్రమల శాఖలో ఎంఎస్ఎంఈల కోసం ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ విభాగానికి ఒక కార్యదర్శిని కూడా నియమించాలన్నారు. రాష్ట్రం నుంచి బహుళ ఉత్పత్తులు, బహుళ దేశాలకు ఎగుమతులు లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.

ఈ సమీక్షా సమావేశానికి పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, చీఫ్ సెక్రటరీ డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ విజయానంద్, రెవెన్యూశాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది, మార్కెటింగ్, సహకారశాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ ప్రవీణ్ కుమార్, టూరిజం సీఈవో కన్నబాబు, ఐటీ శాఖ కార్యదర్శి కోన శశిధర్, ఎన్ఆర్ఈడీసీఏపీ వీసీ అండ్ ఎండీ ఎస్.రమణా రెడ్డి, పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ అమరేంద్ర కుమార్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.




# పట్టణ స్థానిక సంస్థల్లో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదనం అవాస్తవం

**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**

పట్టణ స్థానిక సంస్థల్లో కాంట్రార్టర్లకు బిల్లులు చెల్లించలేదనంలో ఏమాత్రం వాస్తవం లేదని, ఇప్పటి వరకూ సి.ఎఫ్.ఎం.ఎస్.లో పెండింగ్‌లో ఉన్న 2,760 బిల్లులకు సంబందించి రూ.510.46 కోట్లు చెల్లింపు చేయడం జరిగిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. నిధులు కొరత కూడా ఏమాత్రం లేదని, ఎటు వంటి బిల్లుల బకాయిల ఉన్నా సరే వెంటనే చెల్లించాలని కూడా ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. 2017-18 సంవత్సరంలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సి.ఎఫ్.ఎం.ఎస్. విదానంలో అనుసరిస్తున్న ప్రొటోకాల్ విదానం వలనే చెల్లింపుల్లో జాప్యానికి కారణమని మంత్రి తెలిపారు. సోమవారం వెలగపూడి ఆంధ్రప్రదేశ్ సచివాలయం నాల్గో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో రాష్ట్ర పురపాల, పట్టణాభివృద్ది శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మితో కలసి మంత్రి పాత్రికేయులతో మట్లాడుతూ పురపాలక, పట్టణాభివృద్ది శాఖ పరంగా నిర్వహిస్తున్నపనులు, వాటి చెల్లింపులకు సంబందించిన విషయాలను వివరించారు. రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల్లో బిల్లులు అన్నీ పేరుకు పోయాయని, గుత్తేదారులకు చెల్లింపులు జరపకపోవడం వల్ల పనులన్నీ అగిపోయాయని, పనుల నిర్వహణకు ఎన్ని సార్లు టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు రావడం లేదంటూ పలు అవాస్తవాలతో కథనాన్ని ఒక ప్రముఖ దినపత్రిలో ప్రచురించడాన్ని మంత్రి ఖండించారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ది శాఖ పనులకు సంబందించి గత వారం పదిరోజుల్లో సి.ఎఫ్.ఎం.ఎస్.లో పెండింగ్‌లో నున్న 2,760 బిల్లులకు సంబందించి రూ.510.46 కోట్లు చెల్లింపు చేయడం జరిగిందని తెలిపారు.



రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి బాద్యతలు చేపట్టినప్పటి నుండి పట్టణ స్థానిక సంస్థలకు పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించే విధంగా మరియు పూర్తి స్థాయిలో స్వేచ్చను ఇస్తూ నూతన జవసత్వాలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు.

రాష్ట్ర పురపాల, పట్టణాభివృద్ది శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలోనున్న 123 పట్టణ స్థానిక సంస్థల్లో కేవలం 7 స్థానిక సంస్థల్లోనే సమస్యలు ఉన్నాయని, మిగిలిన అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో పనులు సజావుగానే సాగుచున్నాయన్నారు. పనులకు సంబందించిన అన్ని పెండింగ్ బిల్లులకు పూర్తి స్థాయిలో చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. చెల్లింపులు విషయంలో కాంట్రాక్టర్లు ఎవరూ ఇబ్బంది పడటం లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ది శాఖ కమిషనర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## 45 పైసలకే రూ.10 లక్షల ప్రయాణ భీమా

**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**

ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకు పెరుగుతోంది. మృతుల్లో తెలుగువాళ్లే దాదాపు 120 మంది ఉన్నారని తెలుస్తోంది. చనిపోయినవారిలో, కుటుంబం మొత్తానికి జీవనాధరమైన వ్యక్తులు కూడా ఉండవచ్చు. వాళ్ల మరణంతో ఆ కుటుంబం ఆర్థిక-సామాజిక పరిస్థితి ఒక్కసారిగా తల్లకిందులవుతుంది. ఈ పరిస్థితుల్లో, ట్రైన్ ట్రావెల్ ఇన్సూరెన్స్ ఆర్థికంగా ఆదుకుంటుంది. దీనికి అయ్యే ఖర్చు కూడా నామమాత్రం. కేవలం 45 పైసల ఖర్చుకే రూ10 లక్షల భీమా అందుతుంది.

**45 పైసలకే రూ10 లక్షల ప్రయాణ భీమా**

మీరు కూడా తరచుగా/అరుదుగా రైలు ప్రయాణం చేస్తుంటే, ఇప్పుడు చెప్పబోయే అతి ముఖ్యమైన విషయాన్ని కచ్చితంగా గుర్తు పెట్టుకోండి. మీరు ఇప్పటివరకు చాలాసార్లు రైలు ప్రయాణం చేసినా, ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకుని ఉండరు. రైలు ప్రయాణం కోసం ఆన్లైన్లో టిక్కెట్ బుక్ చేసే సమయంలో, ట్రావెల్ ఇన్సూరెన్స్ ఆప్షన్ కూడా కనిపిస్తుంది. దీనిని టిక్ చేయండి. దీనివల్ల, కేవలం 45 పైసలకే రూ.10 లక్షల బీమా కవరేజ్ అందుతుంది. రైలు ప్రయాణ సమయంలో దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే, ఆ బీమా డబ్బు మీ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలుస్తుంది.

ఆన్లైన్లో రైలు టిక్కెట్లను టపాటపా బుక్ చేసుకునే పాసింజర్లలో చాలామంది ట్రావెల్ ఇన్సూరెన్స్ ఆప్షన్ను ఎంచుకోవడం లేదు. ఏం కాదులే అన్న నిర్లక్ష్యం ఒక కారణమైతే, అసలు అలాంటి ఆప్షన్ ఒకటి ఉందని తెలియకపోవడం మరొక ప్రధాన కారణం. బీమా కోసం చెల్లించాల్సిన మొత్తం ఒక్క రూపాయి కన్నా తక్కువే కాబట్టి, పోతేపోనీ ఒక్క రూపాయి అనుకోండి. మన చేతుల మీదుగా ఎన్ని రూపాయలు వృథాగా ఖర్చు కావడం లేదు?, కానీ, ఇది మాత్రం వృథా కాదు, ఆర్థిక రక్ష. దురదృష్టవశాత్తు ఒడిశా లాంటి సంఘటనలు జరిగినప్పుడు, మరణించిన వ్యక్తి కుటుంబానికి 10 లక్షల రూపాయల వరకు కవరేజ్ అందుతుంది. గాయపడిన వారికి కూడా బీమా కవరేజ్ ఉంటుంది.

**నామినీ పేరు తప్పనిసరి**

రైలు ప్రయాణం కోసం ఆన్లైన్లో టిక్కెట్ బుక్ చేస్తున్నప్పుడు..ఐఆర్‌సిటిసి వెబ్సైట్లో, యాప్లోనూ ఇన్సూరెన్స్ ఆప్షన్ కనిపిస్తుంది. ఆ ఆప్షన్ ఎంచుకున్న తర్వాత మీ మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీకి లింక్ వస్తుంది. ఆ లింక్ను బీమా సంస్థ పంపుతుంది. లింక్ మీద క్లిక్ చేస్తే మరో పేజీ ఓపెన్ అవుతుంది. అక్కడ నామినీ వివరాలు తప్పనిసరిగా పూరించాలి. ఎందుకంటే బీమా పాలసీలో నామినీ పేరు ఉంటే బీమా క్లెయిమ్ పొందడం సులభం అవుతుంది.

**ఎంత క్లెయిమ్ పొందుతారు?**

రైల్వే ట్రావెల్ ఇన్సూరెన్స్ ఉన్న సందర్భంలో, రైలు ప్రయాణ సమయంలో ప్రయాణీకుడికి ఏదైనా ప్రమాదం జరిగితే, జరిగిన నష్టాన్ని బట్టి భీమా మొత్తం అందు తుంది. రైలు ప్రమాదంలో ప్రయాణికుడు మరణిస్తే అతని కుటుంబానికి రూ.10 లక్షలు అందుతుంది. ప్రమాదంలో రైల్వే ప్రయాణికుడు పూర్తిస్థాయి అంగవైకల్యం చెందినా భీమా కంపెనీ అతనికి 10 లక్షల రూపాయలను పరిహారంగా ఇస్తుంది. పాక్షిక అంగవైకల్యానికి రూ.7.5 లక్షలు, గాయాలు అయితే రూ.2 లక్షలను ఆసుపత్రి ఖర్చులుగా చెల్లిస్తుంది. రైలు ప్రమాదం జరిగిన 4 నెలల లోపు క్లెయిమ్ చేసుకోవచ్చు. భీమా కంపెనీ కార్యాలయాన్ని వెళ్లి, వాళ్లు అడిగిన వివరాలు, పత్రాలు సమర్పించి భీమా మొత్తాన్ని పొందవచ్చు.భారతీయ రైల్వే అందిస్తున్న ఈ ఫెసిలిటీని మీరు గతంలో పెద్దగా పట్టించుకోకపోయి ఉండవచ్చు. ఇకపై మాత్రం మరిచిపోవద్దు. మీరు చూపే చిన్నపాటి శ్రద్ధ, మీ కుటుంబం మొత్తానికి ఆర్థిక రక్ష.

# ఘోర రైలు ప్రమాదం

- మృతులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియో
- చాలా బాధపడ్డా : ప్రధాని నరేంద్ర మోడీ
- రైలు ప్రమాదంపై మమతా బెనర్జీ దిగ్భ్రాంతి

**ఒరిస్సా, నేటి పత్రిక ప్రజావార్త :**

ఒడిశాలోని బాలేశ్వర్ జిల్లా బహనాగ రైల్వేస్టేషన్ సమీపంలో జరిగిన రైలు ప్రమాద దుర్ఘటనలో 50 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు భావిస్తున్నారు. మరో 350 మందికిపైగా క్షతగాత్రులై ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. బహనాగ్ రైల్వేస్టేషన్ వద్ద సాయంత్రం 7.15 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ఘటనా స్థలికి చేరుకున్న ఎన్‌డీఆర్‌ఎఫ్, ఓడీఆర్‌ఎఫ్, అగ్నిమాపక బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. బోగీల్లో చిక్కుకున్న వారిని రెస్క్యూ సిబ్బంది బయటకు తీశారు. క్షతగాత్రులను సోరో, గోపాల్‌పూర్, ఖంటపాడ పీహెచ్‌సీలకు తరలించారు. బాలేశ్వర్‌లో ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్‌ను రైల్వే అధికారులు ఏర్పాటు చేశారు. బాధితుల సమాచారం కోసం ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ నంబర్ 06782262286కు ఫోన్ చేయాలని అధికారులు తెలిపారు. సహాయక చర్యలను మరింత ముమ్మరం చేసేందుకు మూడు ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు, నాలుగు రాష్ట్ర సహాయక బృందాలు రంగంలోకి దించారు.

మృతులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియో

ఒడిశా రైలు ప్రమాదంలో మృతులకు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు. మృతులకు రూ.10లక్షలు, తీవ్రంగా గాయపడినవారికి రూ.2లక్షలు, స్వల్ప గాయాలు అయిన వారికి రూ.50వేలు చొప్పున పరిహారం ప్రకటించారు.

చాలా విషాదకరం : నవీన్ పట్నాయక్?

ఈ ఘటనపై ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ విచారం వ్యక్తంచేశారు. ఈ ఘటన చాలా విషాదకరమన్నారు. శనివారం ఉదయం ఘటనా స్థలానికి వెళ్లనున్నట్టు తెలిపారు. రెవెన్యూశాఖ మంత్రి ప్రమీలా మాలిక్‌ను ఘటనా స్థలికి వెళ్లాలని ఆదేశించారు.

చాలా బాధపడ్డా : ప్రధాని నరేంద్ర మోడీ

ఈ రైలు ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. 'ఒడిశాలో జరిగిన రైలు ప్రమాదం గురించి విని బాధపడ్డాను. ఈ దుఃఖ సమయంలో, నా ఆలోచనలు మృతుల కుటుంబాలతో ఉన్నాయి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మాట్లాడి పరిస్థితిని సమీక్షించాను. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని నరేంద్ర మోడీ ట్వీట్ చేశారు.

రైలు ప్రమాదంపై మమతా బెనర్జీ దిగ్భ్రాంతి

కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదానికి గురికావడంపై బంగాల్ సీఎం మమతా బెనర్జీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. తమ రాష్ట్రం నుంచి ప్రయాణికులతో వెళ్తున్న రైలు బాలేశ్వర్ వద్ద ఈ సాయంత్రం గూడ్సు రైలును ఢీకొట్టిందని తెలిపారు. తమ రాష్ట్రానికి చెందిన వారి క్షేమం కోసం ఒడిశా ప్రభుత్వం, సౌత్ ఈస్టర్న్ రైల్వేతో సమన్వయం చేస్తున్నట్టు తెలిపారు. ఇందుకోసం ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని చెబుతూ.. 033-22143526/22535185 నంబర్లను ఆమె షేర్ చేశారు. ఘటనా స్థలానికి 5-6 సభ్యుల బృందంతో పాటు రైల్వే అధికారులను పంపిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర సీనియర్ అధికారులతో కలిసి తాను వ్యక్తిగతంగా అక్కడి పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించనున్నట్టు దీదీ చెప్పారు.



ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన స్టేషన్లలో రైల్వేశాఖ ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు చేసింది.

విశాఖలో హెల్ప్‌లైన్ నంబర్లు: 08912746330, 08912744619, విజయనగరం: 08922-221202, 08922-221206, విజయవాడ: 0866 2576924, రాజమహేంద్రవరం: 08832420541.

## చేనేత రంగాన్ని ఆదుకున్న కుటుంబాల సంక్షేమాన్ని ప్రాధాన్యనిస్తాం.. గంజి చిరంజీవి



**రాజమహేంద్రవరం, నేటి పత్రిక ప్రజావార్త :**

చేనేత ప్రాధమిక రంగంలో కార్మికులుగా పనిచేస్తూ ఆరంగం అభివృద్ధికి కృషి చేస్తున్న కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తోందని చేనేత ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పేర్కొన్నారు. సోమవారం మినీ బైపాస్ రోడ్డులో గల చేనేత సహకార సంఘం భవనం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 29 మంది బాధిత కుటుంబాలకు చెందిన నామినీలకు ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా చైర్మన్ గంజి చిరంజీవి మాట్లాడుతూ చేనేత రంగంలో పనిచేస్తూ మరణించిన చేనేత కార్మిక కుటుంబాలకు బీమాతో పాటు అదనంగా రు.12500/- చొప్పున జిల్లాకు చెందిన 29 మంది కుటుంబాలకు పరిహారం అందజేస్తున్నామన్నారు. ఆ కుటుంబాలకు ప్రభుత్వం తరపున అండగా నిలుస్తామన్నారు.

**చెక్కులు అందుకున్న బాధిత కుటుంబాలు**

సిహెచ్ బుల్లిరాజు, ఆర్.కోటమ్మ, జె. సావిత్రమ్మ, చెల్లా శివయ్య,ఎస్.రాచయ్య, ఎసీ వెంకటేశ్వర్లు, టి.కోటేశ్వరరావు, ఒగ్గు సత్యనారాయణ, టి. సత్యనారాయణ, యం.రంగనాయకమ్మ, నీలం నాగరత్నం, టి.బీ.వీరనాగయ్య, ఏబీ.కోటయ్య, వీ.వీరన్న, పి.వెంకటేశ్వరావు, ఎస్.చంద్రరావు,ఆర్.విశ్వనాథం, కె.రామలింగేశ్వరరావు, కే. కోటేశ్వరరావు, ఎస్.వెంకమ్మ, ఎస్.వెంకన్న, యం.వరలక్ష్మి, ఆర్కేబీ నాగన్న, వైసీ నారయ్య, యం.చిన లోవరాజు, జి.సత్యం, జి.నాగభూషణం, సిహెచ్. పోలార్నం, ఎ.అన్నవరం కుటుంబ సభ్యులకు చైర్మన్ చిరంజీవి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆప్కో డైరెక్టరు డి.సత్యనారాయణ, యం.వీర్రాజు, ఆప్కో డీఎం కె.పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి గుడివాడ పర్యటన కార్యక్రమ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**గుడివాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ పి జాషువా, ఎమ్మెల్సీ- ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురాం, బందరు ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య నాని సోమవారం మల్లాయపాలెం టిడ్కో గృహాల వద్ద ముఖ్యమంత్రి కార్యక్రమం ఏర్పాట్లు పరిశీలించారు. తొలుత హెలిప్యాడ్ ఏర్పాటుకు స్థల పరిశీలన గావించి, అనువైన స్థలం గుర్తించి, హెలిప్యాడ్ వద్ద చేయవలసిన ఏర్పాట్లు గురించి ముఖ్యమంత్రి భద్రతా విభాగం, జిల్లా పోలీస్, రెవిన్యూ, ఆర్ అండ్ బి సంబంధిత అధికారులతో చర్చించారు. హెలిపాడ్ చుట్టూ వెన్యూ చుట్టు మెష్ బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని, హెలిపాడ్ వద్ద విఐపిలు వేచి ఉండేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. టిడ్‌కో గృహా సముదాయాల వద్ద ఏర్పాటు చేసిన వైయస్సార్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించుటకు రిమోట్/ మాన్యువల్‌గా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. విగ్రహం వద్ద ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించుటకు అవసరమైన ఎత్తులో చిన్న వేదిక ఏర్పాటు చేయాలని సూచించారు. హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి దిగి టిడ్కో గృహ సముదాయంలోకి ప్రవేశించుటకు రోడ్డు ఏర్పాటు చేయాలని అన్నారు. సభాస్థలి వద్ద ప్రొక్లైన్తో చదును చేసే పనులు పరిశీలించారు సభాస్థలి వద్ద గృహ సముదాయాల నమూనా ఏర్పాటుతోపాటు గృహాల వివిధ నిర్మాణ దశల ప్రగతిని తెలిపే ఫోటో గ్యాలరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. విఐపి వాహనాల పార్కింగ్, ఇతర వాహనాల పార్కింగ్ ప్రదేశాలు గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమ షెడ్యూలు విడుదల కాగానే ఏ ఎస్ ఎల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యమంత్రి కార్యక్రమం భద్రత ఏర్పాట్లతోపాటు అన్ని ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించడం జరుగుతుందన్నారు. గుడివాడ ఆర్డీవో పద్మావతి, టిట్కో ప్రాజెక్ట్ అధికారి బి.చిన్నోడు, గుడివాడ మున్సిపల్ కమిషనర్ మురళీధర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## మజ్జిగ సేవనం మహా ఆరోగ్యం

**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**



కాలాలతో సంబంధం లేకుండా అన్ని వేళలా పల్చటి మజ్జిగ తీసుకోవడం అనేది ఆరోగ్యానికి ఎంతో మంచి అనే విషయం మనం తరుచుగా వింటూనే ఉంటాము. పెరుగు ప్రో బయోటిన్ ఇది మన గట్ హెల్త్‌కి చాలా మంచి అని వైద్యులు కూడా సూచి స్తుంటారు. అయితే పెరుగుని అలాగే త్తినడం కన్నా కూడా మజ్జిగ రూపంలో తీసుకుంటే ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు చేకురతాయి అని మన పురాతన ఆయుర్వేద వైద్యంలో సైతం పేర్కొనడం విశేషం. ఒంటికి చలవ చేయడం, కళ్ళలో మంటలు తగ్గడం. మన శరీరానికి కావలసిన ప్రోటీన్స్ అందివ్వడం, ఎముకల బలానికి కావాల్సిన కాల్షియం ఉండడం ఇలా ఎన్నో ప్రయోజనాలు ఈ మజ్జిగలో ఉన్నాయి. అరకప్పు పెరుగులో ఒక పచ్చి మిర్చి. అర అంగుళం అల్లం ముక్క, గుప్పెడు కరివేపాకు, ఒక స్పూన్ అవిసె గింజల పొడి, చిటికెడు దాల్చిన చెక్క పొడి, రెండు గ్లాసుల నీరు అన్ని కలిపి మిక్సీలో వేసి గ్రైండ్ చేసుకోండి. మీరు రోజు తీసుకునే మజ్జిగని మరింత బలమైన పానీయంగా తాయారు చేయడానికి ఈ విధంగా తాయారు చేసుకోండి. మజ్జిగని గనుక మీరు ఇలా తాయారు చేసుకుని తగినట్లయితే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకురతాయి. మీ చర్మం, జుట్టు, కళ్ళు, మరియు గుండె ఆరోగ్యానికి ఉపయోగం.

## కల్పవృక్ష వాహనంపై రాజగోపాల స్వామి అలంకారంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి

**తిరుపతి, నేటి పత్రిక ప్రజావార్త :**

నారాయణవనం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన శనివారం ఉదయం స్వామివారు శ్రీ రాజగోపాల స్వామి అలంకారంలో కల్పవృక్ష వాహనంపై దర్శమిచ్చారు. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ ఆలయ మాడ వీధుల్లో కోలాహలంగా వాహనసేవ జరిగింది. అనంతరం ఉదయం 10 నుండి 11 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరి నీళ్ళతో అభిషేకం చేశారు. వాహనసేవలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ నాగరాజు పాల్గొన్నారు.

# ఆమరణ నిరాహార దీక్షలో కూడా మానవత్వాన్ని చాటుకున్న గాంధీ నాగరాజన్

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త:**

ఆమరణ నిరాహార దీక్షలో కూడా గాంధీ దేశం ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం ఊర్మిళానగర్‌లోని గాంధీ దేశం ట్రస్ట్ కార్యాలయం వద్ద మొదటి రోజు ఆమరణ నిరాహార దీక్షను చేపట్టిన ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ తనదైన శైలిలో తన ధాతృత్వాన్ని, మానవత్వాన్ని చాటుకుని తన కోసం దీక్షా శిబిరానికి వచ్చిన ఆరోగ్యం సరిగా లేకుండా కాళ్ళు చేతులు సరిగా పనిచేయని స్థితిలో మాట్లాడలేని అబ్దుల్లా అనే ఓ యువకుడికి భోజన సమయంలో తాను దీక్షలో వున్నా కూడా తన తోటి వారి కోసం పాటుపడే ఆయన తన చేతులతో అతని భోజనం పెట్టడం అభినందనీయం. ఈ సందర్భంగా గాంధీ నాగరాజన్ మాట్లాడుతూ

అబ్దుల్లా అనే ఈ యువకుడు తన స్థానికుడని ఎప్పటి నుంచో తన దగ్గరకు వచ్చి తన చేతులతో భోజనం పెట్టించుకుని సంతృప్తితో వెళ్ళి సందర్భాలున్నాయన్నారు. ఏదైనా తట్టుకోవచ్చుగాని ఆకలిని మానవుడు తట్టుకోలేడని ఆ సమయంలో తన ఆకలిని తీర్చిన వారిని దేవునితో సమానంగా చూస్తారని అటువంటి వారిని జీవితకాలం మరిచిపోలేరన్నారు. అదే విధంగా గాంధేయ సిద్దాంతంలో కూడా తన కోసం కాకుండా పరులకోసం పాటుపడాలని గాంధీ మహాత్ముడు తెలిపారన్నారు. రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ కూడా అదే దారిని అవలంభించారన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రత్యేక హొదా, చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్, మద్యపానం నిషేధం కోరుతూ నెల రోజులు తాను శాంతియుతంగా దీక్షలు చేయాలని సంకల్పించి పోలీసు అధికారులు అనుమతి కోరానని దానికి వారు అనుమతి ఇవ్వక పోవడంతో నిరసన తెలియజేస్తూ ఈ దీక్షలను చేపట్టాను కాని ప్రభుత్వానికి, పోలీసు వ్యవస్థకు వ్యతిరేకం కాదన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం ఈ ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. బాలల భవిష్యత్తే భావితరాల భవిష్యత్తు. ప్రజల రక్షణే ప్రజాస్వామ్య పరిరక్షణ అని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు 'బంగారు' భారతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య పోరాటాలను అనుమతి కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష : గాంధీ నాగరాజన్



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త:**

ప్రజాస్వామ్య పరిరక్షణకు తాను శాంతియుతంగా పోరాటాలు చేస్తుంటే పోలీసు అధికారులు అనుమతి ఇవ్వకపోవడానికి నిరసిస్తూ ఈనెల 2 తేదీ నుంచి ఊర్మిళానగర్‌లోని గాంధీ దేశం ట్రస్ట్ కార్యాలయం వద్ద ఆమరణ నిరాహార దీక్షలను చేపడుతున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ తెలిపారు. గాంధీ దేశం ట్రస్ట్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాంధీ నాగరాజన్ మాట్లాడుతూ ప్రత్యేక హొదా, చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్, మద్యపానం నిషేధం కోరుతూ నెల రోజులు దీక్షలు చేయాలని సంకల్పించానని పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో ఆమరణ నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు చెప్పారు. పోలీసులకు సిబిఐ, ఈడి లాగా అంతకన్నా కొన్ని అధికారాలను వారికి ఇవ్వాలన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం ఈ ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. బాలల భవిష్యత్తే భావితరాల భవిష్యత్తు. ప్రజల రక్షణే ప్రజాస్వామ్య పరిరక్షణ అని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు 'బంగారు' భారతి తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అధ్యక్షుడికి తెలియజేయకుండా కార్యక్రమాలా ..? : గయాజుద్దీన్



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త:**

స్థానిక 40వ డివిజన్లో జనసేన పార్టీ కార్యక్రమాలను 40వ డివిజన్ జనసేన అధ్యక్షుడినైన తనకు తెలియకుండా జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ చేయడం సరై నది కాదని 40వ డివిజన్ జనసేన అధ్యక్షుడు షేక్ గయాజుద్దీన్ (ఐజా) విమర్శించారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్ని నెలల నుంచి పోతిన మహేష్ 40వ డివిజన్లో తనకు తెలియజేయకుండా జనసేన పార్టీ తరఫున కార్యక్రమాలు చేస్తున్నారని, ఒంటెద్దు పోకడతో వ్యవహరిస్తూ పార్టీని ప్రజలకు దూరం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. నేడు కూడా జనసేన ఫ్లెక్సీ ఏర్పాటు విషయంలో తనకు విషయాన్ని తెలియచేయకుండా మహేష్, ఆయన అనుచరులు వ్యవహరించడం దారుణమని ఆయన విమర్శించారు. తనపట్ల తీవ్ర వ్యతిరేకతతో వ్యవహరిస్తున్న పోతిన మహేష్ వ్యవహారాన్ని పార్టీ అధి నాయకత్వం దృష్టికి తీసుకెళ్తామని గయాజుద్దీన్ చెప్పారు. గతంలో కూడా పార్టీ సభ్యత నమోదు విషయంలో కూడా మహేష్ ఇలానే ఒంటెద్దు పోకడతో వ్యవహరించారని విమర్శించారు. తనకు సమాచారం ఇవ్వకుండా తన అను చరులతో ఈ డివిజన్లో కార్యక్రమాలను నిర్వ హించడం ఏమాత్రం సరికాదని గయాజుద్దీన్ ఘాటుగా విమర్శించారు. ఇకనైనా ఇటువంటి వ్యవ హారాలకు పోతిన మహేష్ స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. తన పట్ల మహేష్ వ్యవహరిస్తున్న వైఖరిని పార్టీ అధినాయ కుల దృష్టికి గతంలోనే తీసుకెళ్లడం జరిగిందని ఆయన చెప్పారు. మళ్ళీ కొంతకాలం తర్వాత ఇటువంటి చర్యలకు పోతున్న మహేష్ పాల్పడడం సమంజసంగా లేదని, ఈ విషయాన్ని సైతం పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్తామని గయాజుద్దీన్ చెప్పారు.

## డాక్టర్ వీజీఆర్‌కు ఎన్టీఆర్ శత జయంతి పురస్కారం



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త:**

ప్రముఖ చలనచిత్ర నటుడు, పద్మశ్రీ బ్రహ్మానందం చేతులు మీదుగా నటసార్వభౌమ డాక్టర్ ఎన్టీఆర్ శతాబ్ధి పురస్కారం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని విజయవాడ మొగల్రాజపురానికి చెందిన ప్రముఖ మధుమేహ వ్యాధి వైద్య నిపుణులు వేణుగోపాల రెడ్డి(వీజీఆర్) అన్నారు. శనివారంనాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఇటీవల తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఎన్టీఆర్ శతాబ్ధి పురస్కారాన్ని స్వీకరించినట్లు తెలిపారు. ఒక మహానటుడు పేరుతో ఏర్పాటు చేసిన ఇటువంటి పురస్కారాలు పొందినప్పుడు వృత్తిపరంగా మరింత బాధ్యతగా పనిచేయాలనే మానసిక శక్తి పెరుగుతుందన్నారు. గడచిన రెండు దశాబ్ధాలుగా మధుమేహ వ్యాధి నివారణకు విద్యాసంస్థల్లో దాదాపు 10లక్షల మంది విద్యార్థులకు అవగాహన కల్పించడం, నాలుగు వేల అవగాహన వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి లక్షలాది మందికి మధుమేహ వ్యాధి బారినుండి ఏ విధంగా బయటపడొచ్చనే దానిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ పర్యటించి వ్యాధి నివారణ కోసం విశేషంగా కృషి చేయడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాల నిర్వహణ, వ్యాధి నియంత్రకు సంబంధించి రూపొందించిన డాక్టర్ వీజీఆర్ డయాబెటిస్ పుస్తకాలను రెండు తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 8లక్షల మందికి ఉచితంగా అందజేయడం ద్వారా తనకు ఎన్టీఆర్ సెంటినరి పురస్కారం లభించినట్లు డాక్టర్ వీజీఆర్ తెలిపారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ కోసం 40వేల మొక్కలను కడియం నర్సరి నుంచి తీసుకువచ్చి గ్రామీణ ప్రాంతాల్లోనూ, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ పురస్కారం అందుకోవడం ద్వారా తన బాధ్యత మరింత పెరిగిందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు.

## స్వయంకృషికి అరుదైన పురస్కారం



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

మే 28న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని జాతీయ స్థాయిలో 10 రాష్ట్రాల నుండి 101 మంది ప్రముఖులకు ఎన్టీఆర్ లెజండరీ నేషనల్ అవార్డులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఫోనెక్స్ గ్రీన్ వ్యాలీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మానికొండ నాగభాస్కరరావుకు ప్రముఖ సినీ నటుడు మాగంటి మురళీమోహన్ చేతుల మీదుగా ఎన్టీఆర్ లెజండరీ నేషనల్ అవార్డును అందుకున్నారు. అనంతరం సోమవారంనాడు మహాత్మా గాంధీ రోడ్డులోని సిద్ధార్థ మహిళా కళాశాల సమీపంలోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను ఉన్నత విద్యను అభ్యసించనప్పటికీ స్వయంకృషితో నేడు 100మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నానని, సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలను, క్రీడా స్ఫూర్తితో ఎంతోమంది క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఈ పురస్కారం లభించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. చిన్నతనం నుండి నటుడిగా ఎన్టీఆర్‌ను ఎంతగానో అభిమానించేవాడినని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా వాసి అయిన తాను ఎన్టీఆర్ లెజండరీ నేషనల్ అవార్డును అందుకోవడం మధురజ్ఞాపకంగా నిలిచిపోతుందని తెలిపారు. న్యాయనిర్ణేత బద్ధంగా స్క్రీనింగ్ కమిటీ నియయనిబంధనలకు లోబడి తనను ఎంపిక చేసిన ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎఫ్.టి.పి.సి)కి కృతజ్ఞతలు తెలిపారు. తనకు లభించిన జ్ఞాపికను, గోల్డ్‌మెడల్‌ను పాత్రికేయుల సమావేశంలో ప్రదర్శించారు. భవిష్యత్తులో తన వ్యక్తిగతంగా, సంస్థ పరంగా సేవా కార్యక్రమాల దృక్పధంతో ముందుకు సాగుతానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## గడపగడపలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత : దేవినేని అవినాష్



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజాసమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ చర్యలు తీసుకొంటునట్టు ఆ పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్ఛార్జ్ దేవినేని అవినాష్ పేర్కొన్నారు. సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 10వ డివిజన్ 47వ సచివాలయం పరిధిలోని గురుణనాక్ కాలనీ, వాసవీ నగర్ ప్రాంతాల్లో పర్యటించిన అవినాష్ ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాలకు అందుతున్న సంక్షేమ లబ్ది వివరాల కరపత్రాలు అందజేసి ఈ ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గురుంచి వివరించారు.ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రవేశపెట్టిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా ఇంటివద్దకే పెన్షన్లు, సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది అని కొనియాడారు. ఒకవైపు ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేపడుతుంటే ప్రజలలో ప్రభుత్వం కి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్ష టీడీపీ అసత్య ప్రచారాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవలని చూడటం సిగ్గుచేటు అని విమర్శించారు. చలమలశెట్టి శ్రీరంగనాయకమ్మకు దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తూర్పు నియోజకవర్గ దేవినేని అవినాష్ పెన్షన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ ఇంచార్జ్ కరుటూరి హరీష్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, శాప్ డైరక్టర్ కావటి దామోదర్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీవారి ఆలయం తరహాలో స్థానికాలయాల్లో పరిశుభ్రత

**– అధికారులకు జేఈవో శ్రీ వీరబ్రహ్మం ఆదేశం**

**తిరుపతి, నేటి పత్రిక ప్రజావార్త :**

తిరుమల ఆలయం తరహాలో ఇతర టీటీడీ ఆలయాలు, సమాచార కేంద్రాల్లోని ఆలయాల్లో పారిశుధ్య నిర్వహణ ఉండాలని జేఈవో శ్రీ వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఆలయాల నిర్వహణ,అభివృద్ధి అంశాలపై శనివారం అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవీరబ్రహ్మం మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ళు, ఇతర వ్యర్థాలను ఎప్పటి కప్పుడు తొలగించి ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. భక్తులు సైతం పారిశుధ్య నిర్వహణను అభినందించేలా ఉండాలని చెప్పారు. ఇందుకు సంబంధించి శ్రీవారి సేవకుల ద్వారా ఫీడ్ బ్యాక్ తెప్పించుకోవాలని ఆయన సూచించారు. సమాచార కేంద్రాల్లోని ఆలయాల అధికారులు ప్రతి వారం సమీక్ష జరపాలన్నారు. పూలు, పండ్లు, ఇతర దినుసులు సమీకరించుకోవడం, ప్రసాదాల వితరణ, సేవలు, దర్శన వేళల గురించి ఇందులో చర్చించి ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఆలయాల ఆవరణంలో ఉన్న పురాతన చెట్లలో పడిపోయే వాటిని గుర్తించి డి ఎఫ్వోకు తెలియజేయాలని చెప్పారు. శిథిలా వస్థకు చేరిన భవనాలు ఉంటే వాటిని తొలగించడానికి ప్రతిపాదనలు పంపాలని జేఈవో చెప్పారు. విద్యుత్ లైన్ల ద్వారా కూడా ప్రమాదాలు జరక్కుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జనవరి నుండి సమాచార కేంద్రాల ఆలయాలకు ధన, వస్తు రూపంలో వచ్చిన విరాళాల రికార్డులు అధికారులకు పంపాలన్నారు. సుదూర ప్రాంతాల నుండి ఆలయాలకు వచ్చే భక్తులు సులువుగా చేరుకునేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను జేఈవో ఆదేశించారు. ఆలయాల ప్రహరీ గోడ చుట్టూ పూలకుండీలు ఏర్పాటు చేయాలని, పుష్కరిణి పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఉభయ దారులతో చర్చించి ఆలయాల్లో అన్నదానం చేసేలా వారిని ప్రోత్సహించాలని శ్రీవీరబ్రహ్మం సూచించారు. ఆలయాల ప్రత్యేకాధికారులు, డెప్యూటీ ఈవోలు సమావేశంలో పాల్గొన్నారు.

## అసోసియేషన్ ఆఫ్ ఆలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ క్యాబినెట్ 2023- 24 ఇన్స్టలేషన్



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త:**

అసోసియేషన్ ఆఫ్ ఆలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ క్యాబినెట్ 2023- 24 ఇన్స్టలేషన్ సమావేశం ఆదివారం విజయవాడ పున్నమి ఘాట్లో డిస్టిక్ గవర్నర్ జి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్య అతిథులుగా ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ బి తిరుపతి రాజు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ 3 . డాక్టర్ డి బి జి శాస్త్రి, ఇంటర్నేషనల్ డైరెక్టర్ కే రాజేశ్వరరావు, ఇంటర్నేషనల్ అడ్వైజర్ కె రాజేంద్రప్రసాద్, సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ పి వెంకట్రావు, హాజరయ్యారు తొలిత జ్యోతి ప్రజ్వల కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం డిస్టిక్ క్యాబినెట్ తో ప్రమాణస్వీకారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా కూడా ఇంటర్నేషనల్ సేవల్ని విస్తరింప చేసిందని ఈ సందర్భంగా వారు కొనియాడారు, ఈ కార్యక్రమంలో 225 సౌత్ క్యాబినెట్ 2023-24 కి డిస్టిక్ గవర్నర్గా జి వెంకటేష్ డిస్టిక్ గవర్నర్ 1 ఎం చిన్నారావు, డిస్టిక్ గవర్నర్ 2 శ్రీనివాస్ యాదవ్. క్యాబినెట్ సెక్రటరీ అడ్మిన్ రైల్వే శ్రీనివాస్. క్యాబినెట్ సెక్రటరీ యాక్టివిటీ బీఎస్ టి సాయి. ట్రెజరర్ రూరల్ కే ప్రసాద్ రాజు. అర్బన్ ట్రెజరర్ టీ ప్రసాద్ గుప్తా. డిస్టిక్ పి ఆర్ ఓ పోతన శ్రీనివాసరావు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ లు గా రాధిక . రాధా. లలిత రాణి. వ్యవహరించారు

## యువత సేవాభావం పెంపొందించుకోవాలి: అంబటి

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**



ప్రతీ ఒక్కరూ వారికి ఉన్న దాంట్లోనే సేవా కార్యక్రమాలు చేపట్టాలని, ముఖ్యంగా యువత సేవాభావాన్ని పెంపొందించుకుని సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు అంబటి ఆంజనేయలు అన్నారు. సత్య నారాయణపురం నాగేశ్వరరావు పంతులు రోడ్డు లో ఎస్ఎస్ఎస్ కమ్యూనికేషన్ అధినేత జీ ఎస్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో గత 50 రోజులుగా మజ్జిగ పంపిణీ చేస్తూ ప్రజల దాహార్తిని తీరుస్తూ చివరి రోజున పేదలకు అన్నదానం చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. అనంతరం సుమారు 600 మంది పేదలకు అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు కౌన్సిల్ సభ్యులు సాంబశివరావు, ఏపీయూడబ్లుజే విజయవాడ యునిట్ కార్యదర్శి, కొండా రాజేశ్వరరావు, స్స్మాన్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్. రమణారెడ్డి, ప్రభాకర్, కోర్నాని గాంధీ, హనుమంతు, పూర్ణ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల పేరిట చిన్న, మధ్య పత్రికల గొంతు నొక్కుతున్న ప్రభుత్వం : అంబటి ఆంజనేయులు




**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త:**

అక్రిడిటేషన్ మంజూరు చేసే విషయంలో ప్రభుత్వం చిన్న, మధ్య తరహా పత్రికల గొంతు నొక్కుతుందని ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే గౌరవ సలహాదారులు అంబటి ఆంజనేయులు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర చిన్న, మధ్య తరహా పత్రికల సంఘం సామ్న రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం విజయవాడ, గాంధీనగర్ లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంబటి ఆంజనేయులు మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా పత్రికలకు ఇచ్చే అక్రిడిటేషన్లను తగ్గించేందుకు రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ వింతైన నియమ నిబంధనలు విధిస్తున్నారని విమర్శించారు. కమిషనర్ పైకి చెప్పేదొకటి చేసేది ఒకటిగా ఉంటుందని ఆయన ఆరోపించారు. జర్నలిస్టుల సంక్షేమం పట్టని ప్రభుత్వంపై ఉద్యమం చేసేందుకు ఈనెల 13వ తేదీన విజయవాడలో ఒక సమావేశం నిర్వహించేందుకు నిర్ణయించామన్నారు. ఉద్యమ కార్యాచరణ ప్రణాళికపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు మాట్లాడుతూ సమాచార, పౌర సంబంధాల శాఖ జర్నలిస్టులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నదని, అక్రిడిటేషన్ల సంఖ్య తగ్గించేందుకు అధికారులు కొత్త నియమావళిని రూపొందించారని విమర్శించారు. మండల స్థాయి అక్రిడేషన్ల మంజూరుకు సర్కులేషన్ పరంగా నిబంధనలు విధించడం అనేది దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. అర్హత ఉన్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు అందే విధంగా చేయడంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు. కొత్త జిల్లాలలో సామ్నా ప్రాతినిధ్యం కలిగి ఉండే దిశగా కార్యవర్గం కృషి చేయాలని ఆయన సూచించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్దన మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా పత్రికల పట్ల ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని ఆయన కోరారు. ఏపీయూడబ్ల్యూజే పోరాట ఫలితంగానే అక్రిడేషన్ల మంజూరుకు గతంలో విధించిన జీఎస్టీ నిబంధనను ప్రభుత్వం రద్దు చేసిందని ఆయన గుర్తుచేశారు. సభకు అధ్యక్షత వహించిన సామ్నా రాష్ట్ర అధ్యక్షుడు నల్లి ధర్మారావు మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా పత్రికల సమస్యలపై ఏపీయూడబ్ల్యూజే చొరవ తీసుకొని పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల పట్ల చులకన భాగంగా చూస్తున్న ప్రభుత్వ వైఖరి పై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో చిన్న పత్రికల ప్రచురణ 10 సంవత్సరాలు నిర్వహించి, ప్రస్తుతం పీడీఎఫ్ పత్రికలను నడుపుతున్న సీనియర్ జర్నలిస్టులకు వారి సీనియారిటీ ఆధారంగా అక్రిడేషన్లు మంజూరు చేయాలని సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా చిన్న పత్రికల వారికి జిల్లాలో 1o1 చొప్పున అక్రిడేషన్ మంజూరు చేస్తూ అందులో ఒకటి స్టేట్ అక్రిడేషన్ ఉండేవిధంగా చూడాలని తీర్మానం చేశారు. ఐటీ రిటర్న్ నిబంధనను ఎత్తివేయాలని తీర్మానించారు. చిన్న పత్రికలకు నియోజకవర్గానికి ఒక అక్రిడిటేషన్ మంజూరు చేసే విధంగా చూడాలని తీర్మానం చేశారు. 50 శాతం పైగా పత్రికల హాజరు ఉన్న వారికి ఈసారి అక్రిడిటేషన్ల మంజూరులో మినహాయింపు ఇవ్వాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన పలువురు చిన్న పత్రికల ప్రతినిధులు తమ తమ సమస్యలను వివరించారు. చివరగా సామ్నా విజయవాడ నగర అధ్యక్షుడు ఎంవి సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

# ప్రతి గుండె చప్పుడు అమూల్యమే



**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త:**

ప్రతి గుండె చప్పుడు అమూల్యమైనదని, గుండె వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రఖ్యాత గుండె శస్త్రచికిత్స నిపుణులు, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ ఎ.గోపాలకృష్ణ గోఖలే అన్నారు. నగరంలో నూతనంగా నెలకొల్పిన డాక్టర్ శివప్రసాద్ హృదయాలయను ఆదివారం ఆయన ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షు డు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, వైసీపీ తూర్పు నియోజకవర్గ ఇంచార్జి దేవినేని అవినాష్, నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, జెడ్పీ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ గోపాలకృష్ణ గోఖలే మాట్లాడుతూ, గుండెపోటు లక్షణాలను గుర్తించిన వెనువెంటనే వైద్య చికిత్స తీసుకోవాలని అన్నారు. గుండెపోటు వచ్చిన అనంతరం మొదటి మూడు గంటల సమయం అత్యంత కీలకమైనదని, తొలి గంట వ్యవధిలో చికిత్స అందిస్తే మెరుగైన ఫలితాలను సాధించవచ్చని చెప్పారు. అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, అత్యాధునిక సాంకేతిక వసతులతో శివప్రసాద్ హృదయాలను స్థాపించడం అభినందనీయమని ప్రశంసించారు. హాస్పిటల్ అధినేత డాక్టర్ పి.వి. శివప్రసాద్ మాట్లాడుతూ, గడచిన 18 సంవత్సరాలుగా కోస్తాంధ్ర ప్రజలకు మెరుగైన హృద్రోగ చికిత్సలను అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 20 వేలకు పైగా క్యాథ్ ప్రొసీజర్లు, ఆరువేలకు పైగా ఓపెన్ హార్ట్ సర్జరీలు, సంక్లిష్టమైన యాంజియోప్లాస్టీలు, బైపాస్ సర్జరీలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. మొత్తం 60 మంది హృదయ బృందంతో నిరంతర వైద్య సేవలను అందిస్తున్నామని వివరించారు. స్టెంట్లను అమర్చేందుకు తమ హాస్పిటల్లో ప్రత్యేకమైన ఓసీటీ మెషీన్ అందుబాటులో ఉందని, ఈ మెషీన్ ద్వారా స్టెంట్ వేసే సమయంలో రక్తనాళంలోకి సూక్ష్మమైన కెమెరాను పంపి అత్యంత ఖచ్చితత్వంతో స్టెంట్ ను అమర్చవచ్చని అన్నారు. ప్రత్యేకమైన క్రిటికల్ కేర్ విభాగం ద్వారా కేవలం 30 నిమిషాల వ్యవధిలోనే చికిత్సను పూర్తి చేస్తున్నామని, క్రిటికల్ కేర్ విభాగంలో డాక్టర్ జస్వంత్ చౌదరి, సర్జన్లు డాక్టర్ ప్రశాంత్ ప్రభు, డాక్టర్ దిలీప్ తదితర అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు సేవలందిస్తున్నారని చెప్పారు. పేషెంట్లకు ఇబ్బంది లేకుండా ఎటువంటి అడ్వాన్స్ చెల్లింపులు లేకుండానే అత్యవసర చికిత్స ను అందిస్తూ, ప్రాణాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యత అని చాటిచెబుతు న్నామని అన్నారు. అత్యాధునిక వైద్య సేవలను అతి తక్కువ వ్యయంతో ప్రజలందరికీ అందుబాటులో తేవడమే లక్ష్యంగా తమ హాస్పిటల్ కృషి చేస్తుందని డాక్టర్ శివప్రసాద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాస్మెటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ ఎన్.ఆర్.శిరీష, బ్లూ బెల్ ఎండీ ఘంటా శివ సీతారాం, విటెస్కో టెక్నాలజీ ఎస్ఎపీ కన్సల్టెంట్ ఎన్.వినయ్బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ గోవిందరాజస్వామి చక్రస్నానం

**ముగిసిన బ్రహ్మోత్సవాలు**

**తిరుపతి, నేటి పత్రిక ప్రజావార్త :**

తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఉదయం చక్రస్నానంతో ముగిశాయి. ఉదయం 6 గంటలకు శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి, చక్రత్తాళ్వార్ ఆలయం నుండి ఊరేగింపుగా బయల్దేరి కపిలతీర్థంలోని ఆళ్వార్ తీర్థానికి చేరుకున్నారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. అక్కడ స్నపన తిరుమంజనం అనంతరం వైభవంగా చక్రస్నానం నిర్వహించారు. ఆ తరువాత టీటీడీ పరిపాలనా భవనం ఎదుట గల పి.ఆర్.తోటకు వేంచేశారు. సాయంత్రం 5 గంటలకు స్వామి పి.ఆర్.తోట నుండి ఊరేగింపుగా బయల్దేరి శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి చేరుకుంటారు. రాత్రి 7 గంటల నుండి 8.30 గంటల వరకు స్వామివారు బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 8.40 గంటల నుండి 9.30 గంటల వరకు నిర్వహించే ధ్వజావరోహణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్స్వామి, కంకణభట్టార్ ఏపి శ్రీనివాస దీక్షితులు, డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో రవికుమార్, సూపరింటెండెంట్ మోహన్రావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

## ఏపీ ఆదర్శ (మోడల్) పాఠశాలల్లో ఆరో తరగతి ప్రవేశాలకు హాల్ టికెట్లు విడుదల

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**

ఆంధ్రప్రదేశ్ ఆదర్శ (మోడల్) పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతిలో ప్రవేశాలకు హాల్ టికెట్లు విడుదల చేసినట్లు ఏపీ మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ ఎం.వి.కృష్ణారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యార్థులకు జూన్ 11న ప్రవేశ పరీక్ష ఉంటుంది. హాల్ టికెట్లను apms.apcfss.in వెబ్ సైట్లో అందుబాటులో ఉంచామని తెలిపారు.

## కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల దరఖాస్తు గడువు పెంపు

విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :

సమగ్ర శిక్ష అధ్వర్యంలో నిర్వహించబడుతున్న కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలలో బోధనా సిబ్బంది పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో నింపుటకు నోటిఫికేషన్ విడుదల చేయడం విదితమే. ఇంతవరకు 27,484 అభ్యర్థులు వివిధ పోస్టుల కొరకు ఫీజు చెల్లించడం జరిగింది. కానీ, 23,030 మంది మాత్రమే తమ దరఖాస్తులను దాఖలు పరిచారు. ఇంకా మిగిలిన 4454 అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించవలసివుంది. అభ్యర్థుల అభ్యర్ధనను పరిగణనలోనికి తీసుకుని దరఖాస్తుల గడువును తేది: 06.06.2023 వరకు పొడిగించడమైనది. తదుపరి మరోసారి గడువు పెంపు ఉండదని రాష్ట్ర పథక సంచాలకులు, సమగ్ర శిక్ష, ఆంధ్రప్రదేశ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వాసవ్య ఫ్యామిలీ డే-ఘనంగా చెన్నుపాటి విద్య 89 జయంతి ఉత్సవాలు

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**




ప్రముఖ సంఘసంస్కర్త, మాజీ పార్లమెంట్ సభ్యులు చెన్నుపాటి విద్య జయంతి ఉత్సవం స్థానిక వాసవ్య మహిళా మండలి నందు జరిగినాయి. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్ష్యులు డాక్టర్ బి.కీర్తి మాట్లాడుతూ అద్వితీయమైన ఉన్నత భావాలతో 9 మంది మహిళలతో వాసవ్య మహిళా మండలిని 1969లో స్థాపించి మహిళా అభ్యుదయానికి ఎంతో తోడ్పాటు నిచ్చారని ఆమె అన్నారు. వాస్తవిక సంఘదృష్టి వ్యక్తిత్వం (వా-స-వ్య) అనే ప్రతిపాతికనతో సంస్థ పనిచేస్తూ ముందుకు వెళుతున్నామని ఆమె అన్నారు. ప్రతీ సంవత్సరం విద్య పుట్టిన రోజును (5 జూన్) వాసవ్య ఫ్యామిలీ డేగా నిర్వహిస్తామని ఆమె అన్నారు, కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఆమె జీవన ప్రయాణం జరిగిందని ఆమె అన్నారు. అనంతరం ప్రముఖ వైద్యులు జి.సమరం మాట్లాడుతూ విద్య రెండు సార్లు పార్లమెంటు సభ్యులుగా సమాజానికి ఎనలేని సేవలు చేసి అనేక మంది జీవితాలలో మార్పును తెచ్చారని ఆయన అన్నారు. ఎదుటి వారి సమస్యలను వారి సమస్యగా తలచి వారికి వెన్నుదట్టి సహాయకారిగా ఉండేవారన్నారు. వీధిబాలల సంరక్షణ కొరకు ఎంతగానో పాటు పడ్డారని వారు ఆప్యాయత గా అమ్మ పిలిచేవారని ఆయన గుర్తు చేసుకున్నారు. అనంతరం వాసవ్య మహిళా మండలి కార్యదర్శి జి.రశ్మి మాట్లాడుతూ మహిళలు అక్షరాస్యత కలిగిఉండాలన్న ఉద్దేశంతో వయోజన విద్య తరగతులను 1970 దశకంలోనే ప్రారంభించి వారి జీవితాలలో పెనుమార్పు తెచ్చారని, ఆమె వేసిన బాటలోనే ప్రస్తుతం కార్యక్రమాలను రూపొందించి అమలు పరుస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి మెడికల్ డైరెక్టర్ పి.దీక్ష, డాక్టర్ మెహర్ప్రసాద్, చెన్నుపాటి వజీర్, విజయ, వినయ్, వాసవ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న గోవా గవర్నర్



**తిరుమల, నేటి పత్రిక ప్రజావార్త :**
సోమవారం తిరుమల శ్రీవారిని వి.ఐ.పి ప్రోటోకాల్ బ్రేక్ సమయంలో గోవా గవర్నర్ పి.ఎస్. శ్రీధరన్ పిళ్ళై వారు కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు.

## శాంతి యజ్ఞంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**
తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద ఉన్న గోశాలలో నిర్వహించిన శాంతి యజ్ఞంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాల్గొన్నారు. ఇటీవల విజయవాడలో ఏపీ దేవాదాయ, ధర్మాదాయ శాఖ నిర్వహించిన అష్టోత్తర శతకుండాత్మక (108) చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మీ మహా యజ్ఞంలో సీఎం పాల్గొన్నారు. మహాయజ్ఞం విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా వేద పండితుల సూచనల మేరకు, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు నిమిత్తం గోశాలలో శాంతి యజ్ఞం వేదపండితులు నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు శాంతి యజ్ఞంలో డిప్యూటీ సీఎం (దేవాదాయ, ధర్మాదాయశాఖ) కొట్టు సత్యనారాయణపాల్గొన్నారు. శాంతి యజ్ఞంలో పాల్గొన్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు దేవాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు.

## వైభవంగా ముగిసిన జ్యేష్ఠాభిషేకం



**తిరుమల, నేటి పత్రిక ప్రజావార్త :**
స్వర్ణ కవచంలో మెరిసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు. తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన జ్యేష్ఠాభిషేకం ఆదివారం ఘనంగా ముగిసింది. చివరిరోజు ఉభయదేవేరులతో కలిసి శ్రీమలయప్పస్వామివారు బంగారు కవచంలో పునః దర్శనమిచ్చారు. మళ్లీ జ్యేష్ఠాభిషేకం వరకు సంవత్సరం పొడవునా స్వామి, అమ్మవార్లు ఈ బంగారు కవచంతో ఉంటారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఉభయనాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం నిర్వహించారు. శ్రీమలయప్ప స్వామివారికి, దేవేరులకు స్నపనతిరుమంజనం చేపట్టారు. అనంతరం స్వర్ణ కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# వైఎస్సార్ యంత్ర సేవా పథకం కింద పరికరాల పంపిణీలో సీఎం జగన్





**గుంటూరు, నేటి పత్రిక ప్రజావార్త:**
వైఎస్సార్ యంత్ర సేవా పథకంలో భాగంగా శుక్రవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గుంటూరు చుట్టుగుంట సెంటర్‌లో రాష్ట్ర స్థాయి రెండో మెగా పంపిణీ కింద రూ.361.29 కోట్ల విలువ గల 2,562 ట్రాక్టర్లు, 100 కంబైన్డ్ హార్వెస్టర్లు, 13,573 ఇతర వ్యవసాయ పనిముట్లను రైతులకు అందజేసే కార్యక్రమాన్ని లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు ట్రాక్టర్‌ను, కంబైన్డ్ హార్వెస్టర్ స్వయంగా నడిపారు. అనంతరం రూ.125.48 కోట్ల సబ్సిడీ సొమ్మును కంప్యూటర్‌లో బటన్ నొక్కి నేరుగా రైతన్నల గ్రూపుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను అన్ని విధాలా చేయి పట్టుకుని నడిపించడంలో భాగంగా రైతన్నలే ట్రాక్టర్లతో కూడిన వ్యవసాయ పనిముట్లన్నింటినీ అతి తక్కువ అద్దెతో మిగిలిన రైతులకు అందుబాటులోకి తేవడం గ్రామ స్వరాజ్యానికి నిజమైన అర్థం అని అన్నారు. ప్రతి ఆర్బీకే పరిధిలో ఒక కస్టమ్ హైరింగ్ సెంటర్ కింద రైతులకు కావాల్సిన ట్రాక్టర్లు, వ్యవసాయ పరికరాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. ఆ ఆర్బీకే పరిధిలో ఉన్న రైతులే ఒక గ్రూపుగా ఏర్పడి దానిని ఒక కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ కిందకు తీసుకుని వచ్చి, ఆ ఆర్బీకే పరిధిలో ఉన్న మిగిలిన రైతులందరికీ తక్కువ ధరకు ఈ యంత్రాలన్నింటినీ అందుబాటులోకి తీసుకొచ్చే గొప్ప కార్యక్రమానికి తమ ప్రభుత్వం స్వీకారం చుట్టిందన్నారు. తద్వారా 10,444 ఆర్బీకేల పరిధిలో రైతులకు ట్రాక్టర్లతో కూడిన వ్యవసాయ పనిముట్లు తక్కువ అద్దెతో అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.

ఇంతకు ముందు 6,525 ఆర్బీకేల స్థాయిలో, 391 క్లస్టర్ స్థాయిలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లను రైతుల పేరుతో ప్రారంభించాం. వాటి పరిధిలో 3,800 ట్రాక్టర్లు, 391 కంబైన్డ్ హార్వెస్టర్లు, 22,580 ఇతర యంత్రాలు, వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశాం. ఇప్పుడు మరో 3,919 ఆర్బీకేల స్థాయిలో, మిగిలిన 100 క్లస్టర్ స్థాయి కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు అన్నింటిలో 2,562 ట్రాక్టర్లు, 100 కంబైన్డ్ హార్వెస్టర్లు, 13,573 ఇతర యంత్రాలను అందుబాటులో ఉంచుతున్నాం. ప్రతి ఆర్బీకే స్థాయిలో రూ.15 లక్షలు కేటాయించి, అక్కడ ఎటువంటి యంత్రాలు కావాలో రైతులనే నిర్ణయించుకోమని చెప్పాం. వాళ్ల నిర్ణయం ప్రకారం రూ.15 లక్షల మేరకు ఆ యంత్రసేవలన్నీ వారి అవసరాల మేరకు తీసుకొస్తున్నాం. 491 క్లస్టర్ స్థాయి సెంటర్లలో వరి బాగా పండుతున్న చోట కంబైన్డ్ హార్వెస్టర్లు తీసుకు రావాల్సిన అవసరం ఉందని గుర్తించాం. అక్కడ ఒక్కో క్లస్టర్ స్థాయిలో ఒక్కో హార్వెస్టర్‌ను రూ.25 లక్షల వ్యయంతో రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నాం. ఇందుకు రూ.1052 కోట్లు ఖర్చు పెడుతున్నాం. గ్రూపులుగా ఏర్పడిన రైతులు కేవలం 10 శాతం డబ్బులు కడితే చాలు.. 40 శాతం ప్రభుత్వమే సబ్సిడీ కింద ఇస్తుంది. మిగిలిన 50 శాతం రుణాల కింద ఆ ఆర్బీకే పరిధిలో ఉన్న రైతులకు అందుబాటులోకి తీసువస్తున్నాం.

ఆర్బీకే స్థాయిలో ఏ రైతు అయినా ఈ యంత్రాలను అతి తక్కువ అద్దెతో వాడుకునేందుకు వైఎస్సార్ యంత్ర సేవ యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నాం. ఈ యాప్ సహాయంతో 15 రోజులు ముందుగానే వ్యవసాయ ఉపకరణాలను బుక్ చేసుకోవచ్చు. వీటి వల్ల మంచి జరగాలని, ప్రతి ఆర్బీకే పరిధిలోని రైతులు ఈ సేవలను ఉపయోగించుకోవాలని కోరుతున్నాం. ఈ ఏడాది అక్టోబర్ నెలలో 7 లక్షల మంది రైతులకు మంచి చేస్తూ.. వారికి అవసరమైన స్పేయర్లు, టార్పాలిన్లు, వీడర్లు వంటి వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లను నిరుపేదలైన రైతులకు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఆర్బీకే వ్యవస్థను పటిష్టం చేస్తూ, రైతులకు ఇంకా మంచి జరగాలన్న తపనతో ముందుకు వెళ్తున్నాం. ఆర్బీకే స్థాయిలో ఏ రైతు అయినా ఈ యంత్రాలను అతి తక్కువ అద్దెతో వాడుకునేందుకు వైఎస్సార్ యంత్ర సేవ యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నాం. ఈ యాప్ సహాయంతో 15 రోజులు ముందుగానే వ్యవసాయ ఉపకరణాలను బుక్ చేసుకోవచ్చు. వీటి వల్ల మంచి జరగాలని, ప్రతి ఆర్బీకే పరిధిలోని రైతులు ఈ సేవలను ఉపయోగించుకోవాలని కోరుతున్నాం. ఈ ఏడాది అక్టోబర్ నెలలో 7 లక్షల మంది రైతులకు మంచి చేస్తూ.. వారికి అవసరమైన స్ప్రేయర్లు, టార్పాలిన్లు, వీడర్లు వంటి వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లను నిరుపేదలైన రైతులకు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. ఆర్బీకే వ్యవస్థను పటిష్టం చేస్తూ, రైతులకు ఇంకా మంచి జరగాలన్న తపనతో ముందుకు వెళు _న్నామన్నారు.

# ఏరువాక పౌర్ణమి



**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**
భారతీయ సంస్కృతికి, జీవన విధానానికి మూలస్తంభం లాంటిది వ్యవసాయం. దానికి తొలి పనిముట్టు నాగలి, ముఖ్యవనరు వర్షం. ఆ వర్షం కురిసే కాలం మొదలయ్యేప్పుడు రైతులు కృతజ్ఞతతో జరిపే పండుగ 'కృషిపూర్ణిమ'. దీనికే హలపూర్ణిమ, ఏరువాక పున్నమి అనే పేర్లున్నాయి. 'ఏరు' అంటే నాగలి అని, 'ఏరువాక' అంటే దుక్కి ప్రారంభం అనీ అర్థాలున్నాయి. వ్యవసాయా నికి కావలసిన వర్షాన్ని కురిపిస్తాడని భావించే ఇంద్రుణ్ని పూజించడం, నాగలిని పూజించి వ్యవసాయ పనులు మొదలుపెట్టడం జ్యేష్ఠ పూర్ణిమ పర్వదిన ముఖ్యాంశాలు. రైతులు ఈ పండుగ జరపడానికిగల కారణాన్ని పరిశీలిస్తే-నాగలి సారించి పనులు ప్రారంభించడానికి మంచి నక్షత్రం జ్యేష్ఠ అని జ్యోతిష్యశాస్త్రం చెబుతోంది. ఆ నక్షత్రంతో చంద్రుడు కూడి ఉండే రోజు జ్యేష్ఠపూర్ణిమ. చంద్రుడు ఓషధులకు అధిపతి. ఓషధులు (మంచు, ఎరువు, సూక్ష్మధాతువులు) పుష్కలంగా ఉంటేనే వ్యవసాయం అధిక ఫలసాయాన్నిస్తుంది. పై కారణాలన్నింటివల్ల జ్యేష్ఠపూర్ణిమనాడు ఈ పర్వదినాన్ని జరుపుతారు. వ్యవసాయానికి ఆలంబన అయిన పశుసంపద, భూమి, పనిముట్లకు ప్రాధాన్యమిచ్చి పూజించడం ఈ పూర్ణిమ ప్రత్యేకత. నాగలిని శుభ్రపరచి, పసుపు, కుంకుమలతో అలంకరించి పూజిస్తారు. దానితోపాటు పశువులను అలంకరించి వాటితో వ్యవసాయ భూమికీ పూజచేస్తారు. పశువుల కొట్టాలు, కళ్ళాలు మొదలైనవాటినీ శుభ్రంచేసి అలంకరిస్తారు. ఆపైన పొంగలిని (కొన్ని ప్రాంతాల్లో పులగం) వండి వర్షానికి అధిదేవత అయిన ఇంద్రుణ్ని పూజించి నివేదన చేస్తారు. ఆ తరవాత ఆ పదార్థాలను ఆవులకు, ఎడ్లకు తినిపిస్తారు. నాగలిని పూజించి , పశువులను, బళ్లను మేళతాళాలతో ఊరేగించి భూమిలో తొలి వ్యవసాయ పని ప్రారంభిస్తారు. కొన్నిచోట్ల తొలిదుక్కిలో రైతులు కూడా ఎడ్లతో సమానంగా కాడికి రెండోవైపు నిలిచి భూమిని దున్నుతారు. పశువులగెత్తం (ఎరువుగా మారిన పశువుల పేడ) పొలాలకు తరలించే ప్రక్రియా ఈ పూర్ణిమనాడే ప్రారంభిస్తారు.

ఉత్తర భారతదేశంలో దీన్ని 'ఉద్వృషభయజ్ఞం' అని పిలుస్తారు. వృషభం అంటే ఎద్దు. ఉద్ధృతం అంటే లేపడం. అంతవరకు వేసవివల్ల కాస్త విశ్రమించిన పశువులను వ్యవసాయం కోసం సిద్ధపరచడమని అర్థం.

రుగ్వేదంలోనూ వ్యవసాయ పనుల ప్రారంభ దినాన చేసే గౌరవసూచకమైన ఉత్సవ ప్రసక్తి ఉంది. అధర్వణ వేదంలోనూ 'అనడుత్సవం' అనే పేరుతో ఒక ఉత్సవం జరపాలని ఉంది. దీనిలో భాగంగా హలకర్మ (నాగలిపూజ), మేదినీ ఉత్సవం (భూమి పూజ), వృషభ సౌభాగ్యం (పశువుల పూజ) మొదలైన ప్రక్రియలు చేయాలని చెబుతున్నాయి. ఇవేకాకుండా అనేక పురాణాల్లోనూ 'కృషిపూర్ణిమ' ప్రసక్తి ఉంది. వరాహమిహిరుడు రచించిన 'బృహత్సంహిత' లోను, పరాశరుడు రాసిన 'కృషిపరాశరం' లోనూ ఈ ఉత్సవ ప్రసక్తి ఉంది. కర్ణాటక ప్రాంతంలో 'కారణిపబ్బం' అని పిలుస్తారీ ఉత్సవాన్ని.

## సీఎం జగన్‌ను కలిసిన విశాఖపోర్ట్ అథారిటీ నూతన చైర్మన్

**అమరావతి, నేటి పత్రిక ప్రజావార్త :**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ నూతన చైర్మన్ ఎం. అంగమత్తు (ఐఏఎస్) సీఎం క్యాంపు కార్యాలయంలో సోమవారం కలిశారు. ఇటీవలే విశాఖపట్నం పోర్ట్ అథారిటీ నూతన చైర్మన్‌గా అంగమత్తు బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే సీఎం జగన్‌ను అంగమత్తు మర్యాద పూర్వకంగా కలిశారు. దీనిలో భాగంగా అంగమత్తును పూల బొకేతో ఆహ్వానించిన సీఎం జగన్.. ఆపై విశాఖపట్నం పోర్ట్ ప్రతిమను అందజేశారు.

## హ్యాండ్లూమ్ టెక్నాలజి డిప్లొమా కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**తిరుపతి, నేటి పత్రిక ప్రజావార్త :**
ఈ నెల 26 లోపు తిరుపతి జిల్లా, వెంకటగిరిలో గల శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజి నందు (డిహెచ్‌టిటి) మూడు సంవత్సరముల డిప్లొమా కోర్సులకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని చేనేత మరియు జౌళి శాఖ, సహాయ సంచాలకులు వెంకట రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. 10 వ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై వయస్సు : 1-7-2023 తేదీ నాటికి బి.సి. మరియు జనరల్ కేటగిరిలకు 15 నుండి 23 సంవత్సరముల మధ్య, షెడ్యూల్డ్ కులాలు / షెడ్యూల్డ్ తెగలు వారికి 25 సంవత్సరముల వరకు అనుమతించబడునని తెలిపారు. ఇంటర్ మీడియాట్ ఎం.పి.సి., ఇంటర్మీడియట్ వొకేషనల్ (టెక్స్ టైల్), ఐటిఐ పాసైన విద్యార్థులకు నేరుగా డిహెచ్‌టిటి కోర్సులలో రెండవ సంవత్సరంలో ప్రవేశానికి కూడా దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. వెంకటగిరి కళాశాల నందు 53 సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఇతర వివరములు మరియు దరఖాస్తు పొందుటకొరకు www.iihtvgr.com వెబ్‌సైట్/ఫోన్ నెం. : 08625-295003, సెల్ : 9399936872, 9866169908, 9010243054 సంప్రదించాలని చేనేత మరియు జౌళిశాఖ, సహాయ సంచాలకులు వెంకటరామ్ ఆ ప్రకటనలో తెలిపారు.

# మిషన్ లైఫ్ అమలులో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ది అగ్రస్థానం

**విజయవాడ, నేటి పత్రిక ప్రజావార్త :**
ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రిస్తాం, పర్యావరణాన్ని కాపాడుకుంటామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞపూనాలని పర్యావరణ దినోత్సవం-2023 సందర్భంగా రాష్ట్ర ఇంధన, పర్యావరణ, శాస్త్ర-సాంకేతిక, అటవీ, గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలోని ది వెన్యూ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మంత్రి సందర్శించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తరువాత ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లకు ప్రత్యామ్నాయంగా క్లాత్‌తో రూపొందించిన బ్యాగ్‌ను అందించే ఎనీ టైం బ్యాగ్ (ఎటిబి) వెండింగ్ మిషన్‌ను మంత్రి ఆవిష్కరించారు. ప్లాస్టిక్ వినియోగంను నివారించడం, కాలుష్యాన్ని నియంత్రించాలంటూ పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పర్యావరణహిత కార్యక్రమాలను అమలు చేస్తున్న పరిశ్రమలు, ఆస్పత్రులు, స్థానిక సంస్థలను ప్రోత్సహిస్తూ అవార్డులను ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, 1975 నుంచి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా జూన్ 5వ తేదీన పర్యావరణ దినోత్సవంను జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. అందరిలోనూ పర్యావరణం పై అవగాహన కల్పించేందుకు, పర్యావరణంకు ముప్పు లేని జీవన విధానంను అలవర్చుకునేందుకు ఐక్యరాజ్యసమతి ఈ దినోత్సవంను ప్రకటించిందని వివరించారు. ఈ ఏడాది ప్లాస్టిక్ వినియోగం వల్ల ఏర్పడుతున్న కాలుష్యం, దానికి పరిష్కారాలు అనే అంశంపై ప్రపంచం అంతా పర్యావరణ దినోత్సవంను జరుపుకుంటోందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి గతంలో విశాఖపట్నంలో పర్యటించిన సందర్భంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై ఆంక్షలు విధిస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయాన్నిమంత్రి గుర్తుచేస్తూ తిరుమలలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను పూర్తి స్థాయిలో నిషేదించడం జరిగిందన్నారు. కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన మిషన్ లైఫ్ ప్రోగ్రాంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని వెల్లడించారు. అంతేగాక ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్రప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆంధ్రప్రదేశ్‌లో నీటి ఆదా, విద్యుత్ పొదుపు, సరైన ఆహార విధానంను అలవరుచుకోవడం, వ్యర్థాలను తగ్గించుకోవడం, స్వచ్ఛతా కార్యకలాపాల్లో పాల్గొనడం, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం, ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించుకోవడం అనే ఏడు అంశాలపై ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నామన్నారు. అంతేకాదు మిషన్ లైఫ్ ప్రోగ్రాంలో భాగంగా మన రాష్ట్రంలోని సముద్రతీరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే కార్యక్రమాన్ని 15 రోజుల పాటు ప్రజాభాగస్వామ్యంతో చేపట్టామని పేర్కొన్నారు. విద్యుత్ పొదుపు చర్యలు, నీటి పరిరక్షణ విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పత్తికి గానూ గత మార్చి 3,4 తేదీల్లో విశాఖలో జరిగిన పెట్టుబడిదారుల సదస్సుకు ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి, వారితో సౌరవిద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు అవగాహన కుదుర్చుకున్నామన్నారు. ఈ సదస్సులో మొత్తం రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా,రూ. 9 లక్షల కోట్లు సంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి రంగంలో వచ్చాయని వివరించారు. దేశంలోనే మొట్టమొదటిసారి మన రాష్ట్రంలో ఘన వ్యర్థాల నిర్యూలన కోసం 'ఏపీ ఎన్విరాన్ మెంట్ మేనేజ్ మెంట్ కార్పోరేషన్' ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు. పర్యావరణహితం కోసం కృషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలను ప్రతిఏటా పర్యావరణ పరిరక్షణ దినోత్సవం నాడు సన్మానిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

పర్యావరణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ ఏపి పిసిబి ద్వారా గాలి, నీటి కాలుష్యంను తగ్గించుకునేందుకు పలు చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికే సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను నిషేధించడం జరిగిందని, ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నియంత్రించడం, సరైన విధానంలో ప్లాస్టిక్‌ను సేకరించి, వాటిని రీసైకిల్ చేసేందుకు తగు చర్యలు చేపట్టామని నీరబ్ కుమార్ ప్రసాద్ అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ బి.శ్రీధర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం మన దైనందిన జీవనంలో భాగమైందని పేర్కొన్నారు. కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు.

విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ మల్లాది విష్ణు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల ఏర్పడుతున్న హాని నుంచి బయటపడాలంటే, నిపుణులు చేస్తున్న సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. విజయవాడ



నగర పాలకసంస్థ ప్లాస్టిక్‌ను నిషేదించిందని, సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ పై పూర్తి స్థాయిలో కట్టడి చేస్తున్నామన్నారు. అర్బన్ ఫారెస్ట్రీ కింద విజయవాడ నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ డాక్టర్ శిరీషా యాదవ్, జెఎన్‌టియు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.జె. మురళీకృష్ణ,ప్రొఫెసర్ రామకృష్ణ, ఏపీ పీసీబీ మెంబర్ శివకృష్ణారెడ్డి, ఎన్విరాన్ మెంట్ చీఫ్ ఇంజనీర్ ఎన్.వి.భాస్కర్‌రావు, పలువురు పారిశ్రామిక వేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KONDURI SRINIVASARAO, Printed at M/s Arunodaya Note Book Manufacturers Pvt Ltd, D.NO: 33-5-9 Pupaiah Street, Seetharampuram, VIJAYAWADA, Krishna District, Andhra Pradesh and Published From H.No: 24-9/1-148, Ramanagar, Ramakoti Maidanam, Bavajipeta 1st Line cross, VIJAYAWADA Krishna District Andhra Pradesh.
Editor Konduri Srinivasarao, RNI Title APTEL/2021/80559, Phone :9948877444, Email id: konduri999@gmail.com